* కొత్తకొత్తరచయితలు

# లవ్ స్టోరీ

## లవ్ ఎట్ ఫస్ట్ సైజ్

"రింగ్ ...రాంగ్ రింగ్... రాంగ్" రిథమిక్‌గా మ్రోగింది గంట.

"డింగ్...డాంగ్ ...డాళింగ్... డాళింగ్ ..." లయ తప్పి వూగింది పరిమళ్ గుండె.

ముఖంలో సప్త సముద్రాల కెరటాల ఉద్వేగం— కళ్ళల్లో తిలక్ చెప్పిన "కోణాకారపు కోరికలు—'ఝుమ్మని అటే ఎగిరి వెడుతున్న చూపుల శారికలు. "ఏముంది అక్కడ?" ప్రియ మిత్రుడి కొంటె ప్రశ్నకి పరి మళ్ మనసు మగతగా పలికింది-

"ఏముందా? ఉప్పొంగే మధు సముద్రాలు, ఉవ్విళ్ళూరే వెన్నెల జల పాతాలూ, కోటి కోట్ల నక్ష త్రాలూ, రెక్కలొచ్చి విహరించే గులాబీ తోటలూ కలగలిసి వున్నాయి."

ఇవేవీ అతని నోటి నుంచి రాలేదు. రెండుకళ్ళే గుండెకి నోళ్ళి చ్చాయి. ఆ మూగ పలవింతను యిట్టే పసికట్టిన మిత్ర బృందం చిలిపి నవ్వులు సోకి తురాయి చెట్టు తుళ్ళి పడింది.

అల్లంత దూరాన చిలకాకు పచ్చ చుడీదార్ పైజమాలో తొణికిసలాడు తున్న లేత యవ్వనంలో పూత రేకు చిరునవ్వు స్థానే చిరాకు చిట్లింది. నవ్వ బోయిన కళ్ళు నొసటి విరుపుకి బెదిరి గప్ చిప్‌గా మెరుపులు వాపస్ తీసు కున్నాయి.

ఆ పలవించే గుండె తాలూకు శాల్తీ- పరిమళ్!

పూతరేకు నవ్వుతో కోత పెట్టే చిన్నది- కల్హార!!

కల్హార రాక ముందు కాలేజీ ఎలా వుండేది? రోజుకు మూడు సార్లయినా ఈ ప్రశ్న వేసుకోవలసిందేనని ఒట్టు పెట్టు కున్నాడు పరిమళ్... ..

వేసవి శెలవుల తర్వాత కాలేజి రీ- వోపెన్ చేసి నెల రోజులు అయింది. ఫీజులు కట్టే వాళ్ళు కదు తున్నారు. కాలేజి నుంచి వెళ్ళేవారు వచ్చే వారు వస్తున్నారు. ఫస్టు బెల్లు టింగ్...టింగ్ టాంగ్...టింగ్ గ్...గ్ మంది.

ఫస్ట్ అవర్ ప్రారంభం కావటానికి ఐదు నిమిషాలు టైముంది. మూడో బెల్లు టింగ్... మంది.

అప్పటికే క్లాసులోకి వచ్చి ఆడపిల్లల కోసం ఎదురు చూడసాగారు. అబ్బాయిలు. ఆడ పిల్లలు వెయిటింగ్ రూమ్ నించి ఒక్కొక్కరు వస్తున్నారు- అంతే! మొదలయింది గోల!!

"రావమ్మా మహాలక్ష్మి రావమ్మా..."

"రండి...రండి రండి... దయ చేయండి"

ఒకప్పుడు పరిమళ్ ఆట పట్టించిన అమ్మాయి దేవి వయ్యారాలు ఒలికిస్తూ అడుగు పెట్టింది.

"అరే దేవిరా" అన్నాడు ఒక స్నేహితుడు.

"ఏ దేవి, దుర్గా దేవా? కనక దుర్గా దేవా??"

"కాదురా బాబూ కాళికా దేవి" అన్నాడు మరొక స్నేహితుడు.

ఇలా ఈ అయిదు నిమిషాలు క్లాసులోని వారికి అయిదు క్షణాల్లా గడిచాయి. రూమ్ లోకి అడుగు పెట్టాడు తెలుగు లెక్చరర్ వేదంరావు గారు. రూమ్ మొత్తం కలయ చూసి ఒకింత ఆశ్చర్య పోయారు.

"అబ్బాయిలూ ఈ రోజు ఏ వారం?" అన్నారు వేదంరావు గారు.

"సాటర్‌డే" హేళనగా అన్నాడు పరిమళ్.

"ఒరే ఏంటిరా తెలుగు లెక్చరర్‌తో తెలుగు లో చెప్పండిరా" అన్నా రెవరో.

"ఈ రోజు 'షని వారం సార్'—" కొంచెం బిగ్గరగా అన్నాడు మరో విద్యార్థి లేచి.

క్లాసు నవ్వులతో మారు మోగింది.

రూమ్ పరిస్థితి చూసి వేదం రావు గారికి మండి పోయింది.

"ఆపండి... మీ నవ్వూ మీరునూ"

అంతే, క్లాస్ రూమ్ అంతా నిశ్శబ్దం తాండవ మాడింది.

వేదంరావు గారి మెదడులో ట్యూబ్ లైట్ లా వెలిగింది ఈ రోజు శనివారం అని. సాధారణంగా స్టూడెంట్స్ శనివారం తర్వాత 'ఆదివారం శలవు కనుక మధ్యలో ఒక రోజు గ్యాప్ రావడం వల్ల ఒకరి కోసం ఒకరు కాలేజీకి వస్తారు. అలాగే ఆదివార వియోగం తర్వాత వచ్చే సోమవారం కూడా అంచేత శని, సోమవారాలు క్లాసులు కళ కళ లాడతాయి. ఈ రోజు శనివారం అవటం వల్ల క్లాసు పుష్కలంగా వుందని గ్రహించారు వేదం రావుగారు.

* * * *

అలవాటుగా అబ్బాయిలు క్లాసులోకి వచ్చి కూర్చున్నారు.

అమ్మాయిలు వెయిటింగ్ వదలి క్లాస్ రూమ్‌కి వచ్చారు.

మొదలైంది గోల!

ఒక్కొక్కరు వస్తున్నారు - గోల చేస్తున్నారు. అప్పుడో షాక్ తగిలింది క్లాసంతటికీ- ఒత్తయిన ఉంగరాల జుట్టు, తేనె కలిసిన కళ్ళతో, తెలుపు, గులాబీ కలిసిన శరీర ఛాయతో, పూలు కలిసి ఉన్న చిలక పచ్చ చీరలో, తామర పువ్వుల్లాంటి చేతులు, మల్లె తీగలాంటి సన్నని వేళ్ళు— విలువెల్లా సౌందర్య సౌదామినిలా కదిలింది- కల్హార.

పరిమళ్‌తో సహా అంతా మెస్మరైజ్ అయినట్టు చూస్తూండి పోయారు.



"కొత్త కోకిల ఎవరు రోయ్..."

"మాస్తుంటే న్యురు, న్యురుమని పిస్తుంది- బహు సుందరంగా నడుస్తుంది. పేరు సుందరమ్మా, సుబ్బాయమ్మా?" అన్నాడు పరిమళ్.

"కాదురా! సుబ్బమ్మ అయి వుంటుంది" మధు గట్టిగానే అన్నాడు. అంతే బెంచి మీద కూర్చో బోతున్న కల్హార ధవ్‌మని తలెత్తి పైకి చూపింది. ఆ చూపు పాము విషం కక్కు తున్నట్టుంది. ఆ చూపులు ఫెళ్ళుమని కొట్టినట్టు అనిపించకుండా, మన్మధ బాణాలు మదిలో గుచ్చుకున్నట్లయింది పరిమళ్‌కి.

* * * *

రోజులు గడుస్తున్నాయి. కాలెండర్‌లో అంకెలు మారుతున్నాయి.

కల్హార ఫ్రెండ్స్ కలిసి లైబ్రరీ మెట్లు దిగుతున్నారు.

పరిమళ్ ఫ్రెండ్స్ లైబ్రరీకి వెళ్తున్నారు.

కల్హార- పరిమళ్ మెట్లకి

పరిమళ్- కల్హార మెట్లకీ దగ్గరవుతున్నారు.

"అబ్బా... బుగ్గ మల్లె మొగ్గలా ఉంది" చేతి అంచున పడి జర్రున జారిన నీటి బొట్టులా పరిమళ్ నోటి లోనించి జారి పోయింది.

అంతే! అగ్ని పర్వతం పేలినట్లు ఆకాశం నుంచి పిడుగు పడ్డట్టు పరిమళ్ చెంప చెళ్ళు మంది.

సముద్రపు అలలు, జోరుగా రేగిన తుఫాను ఒక్క సారిగా ఆగినట్టు ఒక నిమిషం వరకు కాలేజి వాతావరణం అయోమయం అయింది. ఒక్క సారిగా కో స్టూడెంట్స్ మెట్లు దిగుతున్న శబ్దాలు ఆగి పోయాయి. అందరి దృష్టి పరిమళ్, కల్హార వైపు మళ్ళినాయి.

పరిమళ్‌కి ఏమీ అర్థం కాలేదు.

"స్టుపిడ్! కాలేజీ నీ ఇల్లు అనుకున్నావా? మార్కెట్ అనుకున్నావా! సినిమా హాలు

అనుకున్నావా నీ యిష్టం వచ్చినట్టు ప్రవర్తించటానికి! ఇది కాలేజీ... విద్యనభ్యసించటానికి వచ్చిన సరస్వతీ దేవాలయం. మైండిట్!'' కల్హార వెళ్ళి పోయింది. ఏం జరిగిందో అపుడు తెలిసింది పరిమళ్‌కి. ఏమి చేయాలో అర్థం గాక కల్హారనే చూస్తూ వుండి పోయాడు.

* * * *

స్టూడెంట్స్ కాలేజీలోకి వస్తున్నారు.

గేటు దగ్గర పరిమళ్ ఎవరి కోసమో కళ్ళార్పకుండా అలాగే చూస్తున్నాడు. అంతలోనే కళ్ళు కాంతులతో వెలగసాగాయి. చిరుహాస్యం మొహంలో కనిపిస్తోంది. కల్హార పరిమళ్ కళ్ళలో పడింది. గబ గబా నడుస్తోంది. గేటు దగ్గరకు రాగానే ''ఏనండీ, ఏనండి కొంచెం ఇటు చూడండి'' అన్నా లాభం లేక పోయింది. వడి వడిగా వెళ్ళి పోయింది కల్హార. అలాగే చూస్తూ నిస్సహాయంగా కదిలాడు పరిమళ్.

* * *

తర్వాత రోజుకూడా ''ఏమండీ ఏమండీ కొంచెం నాపైన దయచూడండి ప్లీజ్... ఒక్క మాట మాట్లాడండి'' అన్న పరిమళ్ మాటలు పట్ట నట్టు అటుగా వస్తున్న ఆడపిల్లలతో కలిసింది కంహార.

పరిమళ్‌కి ఏం చేయాలో అర్థం కాలేదు.

ఇంత సేపు వెయిట్ చేసి చివరికి నీరు కారి పోయేటప్పటికి నిరాశగా కాలేజీలోకి వెళ్ళాడు.

* * * *

మరుసటి ఉదయం కల్హార గబగబ కాలేజీకి వస్తోంది. పరిమళ్ అక్కడ లేడు. అటు, ఇటు చూసింది. మనిషిలో ఆవేదన, నిరాశ, ఒక విధమైన సెంటిమెంట్ కొట్టొచ్చినట్టు కనపడింది. కాలేజీ పరికించి చూసింది. లాభం లేదు, పరిమళ్ జాడ లేదు. ఒక్కసారి తల పైకెత్తి చూసింది. ఇదంతా దూరంగా చూస్తూ గమనిస్తున్నాడు పరిమళ్. తలదించి, ఏదో గందర గోళం అయినట్టు తటపటాయించి, వెంటనే కాలేజీలోకి వెళ్ళి పోయింది.

* * * *

కాలేజీ అయినాక కాసేపు వెనుక ఖాళీ స్థలంలో ఉన్న చెట్టు క్రిందకు వచ్చి పుస్తకాలు తిరగేస్తోంది. అలా చూస్తే ఉద్యాన వనంలో విశ్రాంతి తీసుకొంటున్న వన దేవతలా ఉంది కల్హార.

''ఏనండీ...'' లాభం లేదు.

''ఏనండీ...'' కొంచెం బిగ్గరగా అన్నాడు. ధన్‌మని తలపైకెత్తింది అప్పటి దాకా పుస్తకాలలో మునిగి ఉన్న కల్హార.

''అలా పార్కు కెళదాం వస్తారా? ఒక్క మాట మాట్లాడాలి'' పరిమళ్. ఆమె మాట్లాడితే నోటి మంచి ముత్యాలు రాలి పోతాయన్నట్టు ఏమీ సమాధానం యివ్వలేదు.

''మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి ఒక పది నిమిషాలు పార్కుకి వెళదాం వస్తారా'' మరో మారు అడిగాడు.

కల్హార యిపుడు పరిమళ్ కళ్ళల్లోకి చూసింది.

పరిమళ్ కల్హార తేనెకళ్ళల్లోకి చూస్తున్నాడు. ఆ చూపు కొత్తగా ఉంది.

ఆమె గుండె గొంతులో కొచ్చి యథా స్థానంలోకి వెళ్ళినట్టు అనిపించింది. కాని అతనంటే ఒక విధమైన అసహ్యం. ఆమెకి ఉన్న కొద్దీ శరీరం మరమర లాడి పోతున్నట్టుంది.



నందిపాటి శ్రీనివాసరావు
సన్ ఆఫ్ ఎన్. నరసింహారావు
కేర్ ఆఫ్ నాగం కోటేశ్వరరావు
అంగజాల వారి వీధి
మారీస్ పేట
తెనాలి
గుంటూరు జిల్లా

''మిస్టర్ నాకిప్పుడు రావాలని లేదు. రాను'' నిక్కచ్చిగా చెప్పింది.

''నామాట వినండి... కల్హార గారూ! ఇన్నాళ్ళ మేము గోల చేసినా, ఎంత అల్లరి చేసినా ఎవరూ ఒక్క మాట అనలేదు. ఆఖరికి ఆడపిల్లలని అల్లరి పెట్టినా ఏమనే వారు కాదు. అలా చేయక పోవడం వల్ల ఇలా జరిగింది అంతే కల్హార గారూ అంతే... – నాకు మీరంటే ప్రేమ. మిమ్మల్ని చూసిన మొదటి చూపులోనే మిమ్మల్ని నేను ప్రేమించాను. ఐలవ్‌యూ కల్హార గారు ఐలవ్‌యూ'' అంటూ ప్రాధేయ పడ్డాడు.

కల్హార నవ్వుతూ ''మిస్టర్ పరిమళ్ ప్రేమాలేదు, దోమాలేదు... మీరు కలలు కనద్దూ... అసలు ప్రేమనేది అడిగి తీసుకొనేది కాదు దానంతటది పుట్టాలి''– కళ్ళుమెరిపిస్తూ తేనెలు కురిపిస్తూ పలికింది.

''కనీసం మీ ప్రేమకోసం ఏమి చేయాలో చెప్పండి'' కళ్ళల్లో సముద్రాలు పొంగుతున్నా ఎలాగో అడిగాడు.

''ఏమీ చేయనక్కరలేదు. మనిషిగా బ్రతకండి చాలు'' సింపుల్— అన్నట్టు భుజాలు కదిలించింది.

''నేనలా చేస్తే మీకిష్టమేనా? నన్ను ప్రేమిస్తారా మరి?'' పసివాడిలాగే అడిగాడు.

''చెప్పానుగా ప్రేమంటే పడదని—'' నవ్వింది.

'' అయితే మీ ఉద్దేశ్యం—?''

గుండె గొంతుక లోన కొట్లాడుతూంది. ''సమాధానం అర్థం చేసుకోండి'' అంటూ వెళ్ళి పోయింది కల్హార, నవ్వుల కెరటాలు మనస్సు పైకి విసిరి.

పరిమళ్ కళ్ళు కల్హార వెళ్ళిన దిక్కునే గమనిస్తున్నాయి ఏదో పట్టుదలతో.

* * * *

తామరల కొలనల్లే నడుస్తూ కాలేజీ దగ్గరకు వచ్చింది కల్హార. కాలేజి వాతావరణం వేడిగా ఉన్నట్టుంది. గుంపులు గుంపులుగా వున్నారు. చెవులు వుద్వేగంగా కొరుక్కుంటున్నారు. గుస గుసలాడు తున్నారు. అంతా మంచుని ఏదో విచిత్రంగా వుద్వేగంగా చూస్తున్నట్టున్నారు.

కల్హార మెయిన్ గేటు దాటుతూంది.

''ఇదిగో ఈ మహాతల్లే దీనంతటికీ కారణం! ఆమె గారే అందగత్తె అయినట్టు,స్వర్గలోక రంభ కాలేజికి వచ్చినట్లు ఫీలవుతూంది''– చూపిస్తూ అన్నది ఓ విద్యార్థిని.

ఆ మాటలు ఫెళ్ళున కొట్టినట్టయింది కల్హారకి. వాళ్ళు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాలేదు– కానీ తనవైపు కోరచూపులు విసురుతున్నారు.

''ప్రాణం బలిగోర బోతున్న మహాను భావురాలు ఈమె గారే!'' అని మరో సహ విద్యార్థిని. చెంప ఛెళ్ళు మన్నట్టయింది కల్హారకి.

''అతిలోక అందగత్తెగారు వచ్చారు అడ్డం లేండిరా బాబు!'' అని మరో బాణం— ఈసారి అబ్బాయిల నుంచి. ''సత్యభామ గారికి ప్రేమంటే దోమలు కుడతాయట పాపం... రెండు డజనులు 'జెట్' యివ్వండి'' అని మరో గొంతులో వ్యంగ్యం! అప్పటికి తనే ఆ వ్యాఖ్యలకు కేంద్రమని అర్థమయింది. ఇలా తనని ఎందుకు అంటున్నారో?? కళ్ళలో తేనె చేరెక్కింది. ఉచితంగా అన్ని మాటలు పడుతూ ఒక్కసారిగా తల పైకెత్తింది.

**పరిమళ్ కాలేజీ పిట్ట గోడపై మంచుని వున్నాడు.**

కల్హారకి గుండె కొట్టు కోడం ఒక నిమిషం ఆగినట్టయింది.

'' కల్హారా, మీరు నన్ను ప్రేమిస్తున్నారా?'' అరిచాడు పరిమళ్. కల్హార నుంచి సమాధానం ఏమీ రాలేదు. తుపానులో మల్లె తీగలా కంపించి పోతోంది.

''కల్హార గారు... మూడు నెంబర్స్ లెక్క పెడతాను.మీరు ఏమాటాచెప్పక పోతే నా శవం కళ్ళ చూస్తారు. అప్పుడు కూడా నా గుప్పెడంత గుండె కల్హార, కల్హార అనే కొట్టుకుంటుంది. — చెప్పండి!''

''ఒకటి!'' కాలేజీ వాతావరణం నిశ్శబ్దంగా మారింది.

కల్హార అలాగే నడుస్తోంది.

''రెండు''– విద్యార్థినీ విద్యార్థులు ఏమి జరుగుతుందా అని చూస్తున్నారు.

కల్హార కళ్ళు బైర్లు కమ్మినట్టయ్యాయి... అంతా చీకటి!

''మూ...'' అనక ముందే కళ్ళు తిరిగి పడి పోయింది. స్టూడెంట్స్ అంతా గుమి గూడారు.

* * * *

''డాక్టర్—'' పరిమళ్ కళ్ళలో సరముకున్న దుఃఖం!

''ఏమీ భయ పడక్కర్లేదు. కొంచెం కళ్ళు తిరిగినాయి. అంతే!వెళ్ళి చూడచ్చు.''

''సారీ కల్హార- ఇలా అవుతుందని...''

ఆ కళ్ళలో కోటి పువ్వులు తేనెలో స్నానం చేస్తున్నాయి. ''సారీ పరిమళ్ గారూ... నా గురించి మీరిలా ఇంత సాహసానికి దిగుతారని అనుకోలేదు.

ఐ...లవ్...యు...
పరిమళ్...''